




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 30-01-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 112 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు

- గిట్టుబాటు ధరలు లభించేలా చూడటమే లక్ష్యం
- చెరకు చివరి టన్ను వరకు కొనుగోలు చేయిస్తాం
- పిరిడి వద్ద తోటపల్లి ప్రాజెక్టు మిగిలిన పనులకు శంకుస్థాపన
- ఏడాదిలోగా పూర్తిచేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించాం

రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం(విజయభాను న్యూస్) : జిల్లా రైతాంగం పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చేయడం, రైతులు పండించిన పంట ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యానారాయణ చెప్పారు. జిల్లాలో రైతులు వరి, మొక్కజొన్న పంటలను అధికంగా పండిస్తున్నారని, ఈ పంట ఉత్పత్తులను జిల్లాలోనే తగిన విధంగా ప్రాసెస్ చేసి వాటి విలువ పెంచేవిధంగా వ్యవసాయ శుద్ధిపరిశ్రమలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో ఆయకట్టు పెరగడంతోపాటు ఇటీవలి కాలంలో సాగునీటి సౌకర్యాలు పెరగడంతో వరి, మొక్కజొన్న తదితర పంటలు పండిస్తున్నారని వాటికి జిల్లాలోనే ప్రాసెసింగ్ చేసి ప్రతి ఏటా గిట్టుబాటు ధర సమస్యలు లేకుండా ప్రత్యామ్నాయాలు చూస్తున్నట్టు పేర్కొన్నారు. వచ్చే ఏడాదికల్లా వీటిని ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నట్టు చెప్పారు. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందాలనే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు ఫలాలు అందరికీ చేర్చే ఉద్దేశ్యంతోనే ఈ పనులను చేపట్టాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి గారికి వివరించి నిధులు మంజూరు చేయించామని మంత్రి తెలిపారు.

బొబ్బిలి మండలం పిరిడి వద్ద తోటపల్లి ప్రాజెక్టులో ఇంకా మిగిలిపోయి వున్న బ్రాంచి కాలువల నిర్మాణం పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ రూ.58.59 కోట్లను ఈ పనుల కోసం మంజూరు చేసింది. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి

తరువాయి 2లో..

# రాష్ట్ర చరిత్రలో చెత్త ఆర్థిక మంత్రి యనమల

- టిడిపిలో కట్టప్పగా యనమల పేరు వినిపిస్తుంది
- మాజీ మంత్రి యనమలపై ట్విట్టర్ వేదికగా ఎంపి విజయసాయిరెడ్డి మండిపాటు
- రాష్ట్రంలో పాడిరైతులకు మంచి రోజులు
- దేశవ్యాప్తంగా టీనేజర్ల వ్యాక్సినేషన్ లో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఏపీ రాష్ట్ర చరిత్రలో యనమల రామ కృష్ణుడు అతి చెత్త ఆర్థిక మంత్రి అని వైఎస్ఆర్ సిపి పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై శనివారం ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి స్పందించారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన కుట్రలో చంద్రబాబుకు అస్త్రం అందించిన ముద్దాయిగా, తెలుగుదేశం పార్టీలో కట్టప్పగా యనమల రామకృష్ణుడు చరిత్రలో నిలిచిపోయాడని మండిపడ్డారు. ఎన్టీఆర్ శాపం వల్లనే ప్రత్యక్ష ఎన్నికల్లో యనమల వరస పరాజయాల పాలయ్యాడని రాష్ట్రమంతా ప్రచారంలో ఉందని ఆయన అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టగానే చంద్రబాబు కంటే యనమలే మొదట మూర్ఛ పోయాడాని చెప్పారు. యనమల రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పేరు వినడానికే ఇష్టపడట ఈ నమ్మక ద్రోహి అని మండిపడ్డారు. అందుకే తునిలో ఏ ఎన్నికలోను పార్టీని గెలిపించక పోయినా యనమలకు చంద్రబాబు పదవులు కట్టబెట్టాడతాడని అన్నారు. ఇలాంటి ప్రజా తిరస్కృతుల వల్లే పార్టీ భ్రష్టు పట్టిందని కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుం టారని చెప్పారు. ఆర్థిక మంత్రిగా ఏడాదిలో 300 రోజులకు పైగా ఓవర్ డ్రాఫ్ట్, వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లిన చరిత్ర ఆయనదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తానో పేద్ద మేధావి నంటూ నీతి వచనాలు ప్రసంగిస్తారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రజలు ఏనాడో యనమలను మర్చిపోయారని విజయసాయిరెడ్డి ధ్వజ మెత్తారు.

**రాష్ట్రంలో పాడిరైతులకు మంచి రోజులు**

రాష్ట్రంలోని పాడి రైతులకు మేలు చేసేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అమూల్ సంస్థను తీసుకొచ్చారని

తరువాయి 2లో..

# ఎన్టీఆర్, వైఎస్ఆర్.. ఇద్దరికీ భారతరత్న ఇవ్వాలి



గుడివాడ: ఎన్టీఆర్ జిల్లా పేరు పెట్టిన సీఎం జగన్‌కు పాదాభివందనాలు చేస్తున్నట్లు మంత్రి కొడాలి నాని అన్నారు. విజయవాడకు ఎన్టీఆర్ జిల్లాగా నామకరణం చేయడాన్ని హర్షిస్తూ కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్, వైఎస్ఆర్ ఇద్దరికీ భారతరత్న ఇవ్వాలన్నారు. దీంతో పాటు గుడివాడలో క్యాసినో ఆరోపణల నేపథ్యంలో మరోసారి స్పందించారు. "గుడివాడలో క్యాసినో నిర్వహించామని తెదేపా నాయకులు అల్లరి చేశారు. క్యాసినోకు రూ.500కోట్లు వచ్చాయంటున్నారు. 50 క్యాసినోలు ఉన్న గోవాలో ఎన్ని వేల కోట్ల రూపాయలు రావాలి. గుడివాడలో నన్ను ఓడించలేకే లేనిపోని ప్రచారాలు చేస్తున్నారు. ఇక్కడి ప్రజలకు అన్ని విషయాలు తెలుసు. గుడివాడలో 3 రోజుల క్యాసినోకు 362రోజులు ప్రచారం చేస్తున్నారు. తెదేపా నేతలకు జీవితకాలం సమయమిచ్చా.. ఇక వాళ్ల ఇష్టం" అని కొడాలి నాని విమర్శించారు.

# అమూల్‌పై ఉన్న శ్రద్ధ పాడి రైతులపై ఎందుకు చూపడం లేదు

సీఎం జగన్‌కు లేఖ రాసిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి: పాడి రైతులకు ఇచ్చిన హామీల అమలులో ఏపీ సీఎం వైఎస్ జగన్ విఫమమయ్యాని ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. పాడి రైతులకు ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చలేదన్నారు. పాడి రైతుల సమస్యలపై సీఎం జగన్‌కు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. రైతులకు ఇస్తామన్న రూ.4 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. అమూల్ కోసం ఉపాధి హామీ నిధులనూ దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. "అమూల్‌పై ఉన్న శ్రద్ధ పాడి రైతులపై ఎందుకు చూపడం లేదు? అమూల్ వల్ల రూ. 5 నుంచి రూ. 20 వరకు అదనపు లబ్ధి అనేది అవాస్తవం. రాష్ట్రానికి చెందిన డెయిరీలపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. అమూల్ కోసం రూ. 3 వేల కోట్లు ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారు. సహకార డెయిరీ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన శివశక్తి పాల డెయిరీలో రాష్ట్రంలోనే అతి తక్కువ ధరకు పాలు కొంటున్నారు. దేశంలో ఎక్కడైనా లీటర్ పాలకు రూ. 18 చెల్లించారా? రాష్ట్రంలోని సహకార డెయిరీలు, ఇతర సంస్థలను వదిలిపెట్టి బాలామృతం, అంగన్ వాడీలకు పాల సరఫరా కోసం అమూల్‌తో ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం. ఉన్మాద, కక్ష సాధింపు చర్యలతో ఆయా డెయిరీల్లో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. సహకార డెయిరీలను పునరుద్ధరిస్తామనే హామీని నెరవేర్చాలి" అని అచ్చెన్నాయుడు లేఖలో పేర్కొన్నారు.

# ఏపీలో కొత్త కేసులు.. మరణాల్లో తగ్గుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసుల వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. అయితే నిన్నటితో పోలిస్తే కేసుల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. అలానే మరణాలూ తగ్గాయి. 24 గంటల వ్యవధిలో 40,357 నమూనాలను పరీక్షించగా 11,573 పాజిటివ్ కేసులు నమోదైనట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 22,60,181కి చేరింది. కరోనా నుంచి ఒక్క రోజులో 9,445 మంది కోలుకోగా.. ఇప్పటి వరకు 21,30,162 మంది కోలుకుని డిశ్చార్జయ్యారు. కొవిడ్‌తో ఒక్క రోజులో ముగ్గురు మృతి చెందారు. చిత్తూరు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు విడిచారు. దీంతో నేటి వరకు కరోనాతో 14,594 మంది మృతి చెందినట్లు వైద్యశాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1,15,425 యాక్టివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించింది. నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 3,24,06,132 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# అన్నింటికీ సిద్ధపడే ఆందోళనకు దిగాం.. ఎవరికీ భయపడేది లేదు

పీఆర్సీ సాధన సమితి నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు



విజయనగరం: చలో విజయవాడ చూశాకైనా ప్రభుత్వ నిర్ణయం మారాలని పీఆర్సీ సాధన సమితి నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు బొప్పరాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ.. చర్చలకు రాలేదని మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తొమ్మిది మంది నేతలు చర్చలకు వెళ్లి డిమాండ్లను చెప్పి వచ్చామని చెప్పారు. మా డిమాండ్లకు ప్రభుత్వం లిఖితపూర్వకంగా జవాబు ఇవ్వాలని కోరారు. జీవోలు శాస్త్రీయంగా లేవని మీరే చెప్పారు.. వాటిని సరిద్దిద్దాలి డిమాండ్ చేశారు. అన్నింటికీ సిద్ధపడే ఆందోళనకు దిగామని, ఎవరికీ భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగు ముందుకేస్తే తాము నాలుగు అడుగులు వేస్తామని తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య ఘర్షణ వాతావరణం తేవొద్దని బొప్పరాజు పేర్కొన్నారు. పీఆర్సీ ముసుగులో ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. తక్కువ ఫిట్‌మెంట్ ప్రకటించి

తరువాయి 2లో..

# ఏపీ ప్రభుత్వ ట్రెజరీ ఉద్యోగులకు మెమోలు

అమరావతి: పీఆర్సీ జోవోలను వెనక్కి తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు ఆందోళన ఉధృతం చేసినప్పటికీ, ప్రభుత్వం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తక్షణమే ఉద్యోగుల జీతాలు ప్రాసెస్ చేయాలని ట్రెజరీ ఉద్యోగులను మరోసారి ఆదేశించింది. ఈ మేరకు వారికి మెమోలు జారీ చేసింది. బిల్లులు ప్రాసెస్ చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించింది. విధుల్లో నిర్లక్ష్యం వహించే సహించేది లేదని స్పష్టం చేసింది. బిల్లులు ప్రాసెస్ చేయని డీడీవోలు, ట్రెజరీ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు, సంబంధిత విభాగాధిపతులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ సాయంత్రం 6 గంటల వరకు విధుల్లో విఫలమైన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. కొత్త పే స్కేళ్ల ప్రకారం జీతాల చెల్లింపు ఏర్పాట్లు చేయాల్సిందిగా మరోసారి అధికారులను ఆదేశించింది. సిబ్బంది సహకరించకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరింది. ఈ మేరకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త పీఆర్సీ

తరువాయి 2లో..




## జిల్లా జనరల్ మేనజర్ ను కలిసిన ఎంఎస్ ఎంఈ డైరక్టర్ నదియా



పరవాడ : ప్రమాణ స్వీకరణ తర్వాత మొట్టమొదటిసారిగా విశాఖపట్నం ఎం ఎస్ ఎం ఈ డిస్ట్రిక్ట్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర రాజుని మరియు అధికారుల ను పుష్పగుచ్చం అందజేసి ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరక్టర్ శీలం నదియా మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము విశాఖపట్నంలో ఎం ఎస్ ఎం ఈ లో యువతని ఏ రకంగా ప్రోత్సహించాలి మరియు గవర్నమెంట్ సబ్సిడీ లు ఏ విధంగా కల్పించవచ్చు అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం



గాజువాక : (విజయ భాను న్యూస్) : ప్రతి ఒక్కరికి ఆధార్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 66 వ వార్డు బిసి రోడ్డు సచివాలయంలో వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ఆదేశాలతో రాష్ట్ర మైనార్టీ ప్రధానకార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ పర్యవేక్షణలో ఇమ్రాన్ ముఖ్య అనుచరుడు హరి ఆధ్వర్యంలో శనివారం 0 - 5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని ఆధార్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పధకాలు పొందడానికి ఆధార్ నమోదు చాలా కీలకమన్నారు. అందువల్ల చిన్న పిల్లల తల్లిదండ్రులు ఆధార్ నమోదును ఒక బాధ్యతగా తీసుకొని 5 సంవత్సర లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి బాధ్యత పరమైన కార్యక్రమాలు చేపడుతున్న కార్పొరేటర్ ఇమ్రాన్ కు అతని అనుచరుడు హరి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, దుబాయ్ బాషా, ఎన్నేటి కనకరావు, షఫీ, పిట్టా ప్రకాష్ రెడ్డి, కరణం వేణు, పేరం రామకృష్ణ రెడ్డి, ఎస్ కె ఆశ, తాడి వరలక్ష్మి, పల్లా పెంటారావు, రాజా, మోతి, మనోజ్, దేముడు బాబు, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఖాజా, ఫాతిమా, లక్ష్మి, స్వాతి, అనసూయ, రాజు, పర్వేజ్, చిన్న నర్సింగ్, ఇమ్రాన్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల గంజాయి స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్ మెంట్



వి మాడుగుల విజయ భాను విలేఖరి : మండలంలోని ఎం కోడూరు గ్రామం వద్ద శుక్రవారం 20 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మాడుగుల ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు. ఈ దాడిలో 640 కిలోల గంజాయి తో పాటు ఇద్దరు ముద్దాయిలు, ఒక బొలెరో వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సింహాద్రి,బుషన్న, హనుమంతు, అప్పలనాయుడు, రమేష్, జగన్నాథం పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతిలో వరి మరియు కూరగాయల సాగులి



పరవాడ : సేంద్రియ పద్ధతిలో వరి మరియు కూరగాయల సాగులి శనివారం స్వయంబువరం గ్రామం లో డా || భవాని, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కో ఆర్డినెటర్, జిల్లా వనరుల కేంద్రం మరియు డా || సి హెచ్ రామ లక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్తలు, సాయిల్ సైన్స్ వారు రైతులతో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. మునుపు ఖరీఫ్ 2021 నుంచి వరి పంట పై ఈ గ్రామం రైతులు సేంద్రియ పద్ధతిని పాట్టిస్తున్నారు. తదుపరి వేసే పంటలకొరకు మట్టి నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు పరవాడ మండల వ్యవసాయ అధికారిని చంద్రవతి మరియు వి ఏ ఏ అనిత పాల్గున్నారు.

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఒంటెద్దు పోకడ నిర్ణయాలు తీసుకోవడం తగదు

కొయ్యూరు : మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పార్టీలో ఒంటెద్దు పోకడ నిర్ణయాలతో ముందుకు సాగిపోతున్నారని మాజీ జెడ్పీటిసి గాడి శ్రీరామ్మూర్తి అన్నారు. శనివారం మండలంలో చుట్టుబంధ గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎన్నో ఏళ్ల తరబడి పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు ఎటువంటి సమాచారం లేకుండా కొయ్యూరు మండలం చింతవాణి పాలెం గ్రామంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించడానికి వచ్చినా ఈశ్వరి ముఖ్య కార్యకర్తలకు ఎందుకు చెప్పటం లేదో అర్థం కావటం లేదన్నారు. ఏదేమైనప్పటికీ మండల పార్టీ అధ్యక్షులు విషయంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు చెప్పకుండా ఆమె తీసుకున్న నిర్ణయం సరైంది కాదన్నారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు విషయంలో పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి నిర్ణయాలు సరైంది కాదన్నారు. మేమంతా మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ జెండాని మోస్తామని, అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ తనయుడు ఎంవివి.ప్రసాద్‌తోనే ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

## ఆజాది కా అమృత్ మహోత్సవ్




పాడేరు (విజయభాను) : ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం వారు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాడేరు లో యన్ యస్ యస్ యూనిట్ ఆదవార్యం లో జల్ జాగ్రహన్ అభియాన్ (నీటి ని ఓడిసిపట్టడం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్ వై కె కో ఆర్డినేటర్ జి.మహేష్ నీటి సంరక్షణ లో యువత పాత్ర ను, పి.లీల ప్రసాద్ ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో యువత పాత్ర,పి.రమేష్ కుమార్,జువాలజీ లెక్చరర్ నీటిని ఒడిసి పట్టుట గురించి వివరించారు.ఈ కార్యక్రమంలోడా. చంద్రకళ, అనిత, అశ్వని, గౌరి శంకర్ అధ్యాపక బృందం,యువతి,యువకులు పాల్గొన్నారు.

# బొండం లో గ్రామసభ



అరకులోయ. (విజయ భాను న్యూస్) మండలంలోని బొండం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు పంచాయతీ పరిధిలో గల గ్రామ ప్రజలు హాజరై ప్రజల సమస్యలపై వినతి పత్రాలను సమర్పించుకున్నారు గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయితీ సర్పంచ్ భాస్కర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ లో గల అన్ని గ్రామాలలో వస్తున్నటువంటి ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు సి సి రోడ్డు వీధి దీపాలు తుం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న టువంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన రైతుకు అందేలా చూస్తామన్నారు రైతుల సమస్యలపై తీసుకున్న ప్రతి ఒక్క అర్జీలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు అంతేకాకుండా వీధి దీపాలు పింఛను వంటి కార్యక్రమాల్లో తమకున్న కొన్ని సమస్యల వల్ల త్వరగా పూర్తి అవకుండా ఉన్నట్లు ఉన్నాయని ఆయన అన్నారు ఈ సమస్యలపై అత్యధికంగా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేలా చూస్తానన్నారు అలాగే సచివాలయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి తమ తమ విధి నిర్వహణ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో. విఆర్వో లక్ష్మి. వీ ఆర్ ఏ అప్పారావు సర్వే రాజ్ కుమార్. డి ఎ కమల మహిళా పోలీస్ శాంతి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంజీవ్ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాజా రౌండ్ ఫైనాన్సింగ్‌లో 165 మిలియన్ డాలర్లను సమీకరించిన డీల్‌షేర్

విశాఖపట్నం: సోషల్ ఈ-కామర్స్ స్టార్టప్ డీల్‌షేర్ నేడు తమ సిరీస్ ఈ ఫండ్ రౌండ్‌లో భాగంగా 165 మిలియన్ డాలర్లను సమీకరించినట్లు వెల్లడించింది. ఈ రౌండ్‌లో నూతనంగా డ్రాగనీర్ ఇన్వెస్ట్‌మెంట్స్ గ్రూప్, కోరా క్యాపిటల్ మరియు యునిలీవర్ వెంచర్స్‌ను స్వాగతించగా, ప్రస్తుత మదుపరులు అయినటువంటి టైగర్ గ్లోబల్, ఆల్ఫా వేవ్ గ్లోబల్ (ఫాల్కన్ ఎడ్జ్) కూడా ఈ రౌండ్‌లో పెట్టుబడులు పెట్టాయి. ఈ కంపెనీ తమ వినియోగదారుల సంఖ్యతో పాటుగా ఆదాయాన్ని సైతం గణనీయంగా వృద్ధి చేసుకోవడంతో పాటుగా త్వరలోనే ఒక బిలియన్ డాలర్లను చేరుకోనుందని అంచనా. ఈ రౌండ్‌లో సమీకరించిన నిధులను సాంకేతికత, డాటా సైన్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించనున్నారు. తాజా ఫండింగ్ రౌండ్ గురించి డీల్‌షేర్ ఫౌండర్ అండ్ సీఈవో వినీత్ రావు మాట్లాడుతూ "భారతదేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ కంపెనీలలో ఒకటి డీల్ షేర్. గత సంవత్సర కాలంలో మా ఆదాయం, వినియోగదారల సంఖ్య 13రెట్లు వృద్ధి చెందడంతో పాటగా లాభదాయకత సైతం వృద్ధి చెందింది. పది మిలియన్లకు పైగా వినియోగదారులతో 10 రాష్ట్రాలలో 100 నగరాలకు మా కార్యకలాపాలను విస్తరించనున్నాము. దేశవ్యాప్తంగా 5వేల ఉద్యోగావకాశాలను మా సంస్థ సృష్టించింది" అని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు




ప్రాజెక్టు కింద ప్రస్తుతం చేపడుతున్న బ్రాంచి కాలవల పనులను ఆరు నెలల నుంచి ఏడాదిలోగా పూర్తిచేసేందుకు నిర్మాణ సంస్థ అంగీకరించిందని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. తోటపల్లి బ్యారేజ్ వద్ద మొదటి పదికిలోమీటర్ల పరిధిలో వున్న కుడికాలువ బలహీనంగా వుందని, దానిని పటిష్టపరచాల్సి వుందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి నివేదించగా ఆ పనులకు కూడా త్వరలో ఆమోదం లభిస్తుందన్నారు. మరో వారం రోజుల్లో తోటపల్లి రెండో ప్యాకేజీ పనులను కూడా నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలో ప్రారంభిస్తామన్నారు. బ్రాంచి కాల్వ పనులతో పాటు బొబ్బిలి మండలంలోని పిరిడి, అలజంగి, కారాడ తదితర గ్రామాలకు పైపుల ద్వారా తోటపల్లి నీటిని అందించేందుకు కూడా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు కష్టం కలగకుండా చూడాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఏ రైతుకు సమస్య వచ్చినా అది తన సమస్యగా భావించి ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు కృషిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పండించిన ప్రతి పంటకు మద్దుత ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున సాగునీటి సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చి తోటపల్లి పనులను చేపడుతున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలోని చెరకు రైతులకు ప్రైవేటు చక్కెర కర్మాగార యాజమాన్యం నుంచి గతంలో రూ.24 కోట్ల బకాయిలు గతంలో చెల్లించేలా చర్యలు చేపట్టామని, మిగిలి వున్న బకాయిలను కూడా చెల్లించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. చెరకు రైతులు కొద్దికాలం ఓపికతో వుంటే మిగిలిన బకాయిలు కూడా చెల్లించే ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇప్పటికే చెరకు రైతులు నష్టపోకుండా సంకిలిలోని ప్రైవేటు చక్కెర కర్మాగారంతో మాట్లాడి వారు ఇక్కడి రైతుల నుంచి చెరకు తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. దీని ఫలితంగా ఇప్పటివరకు సంకిలి ఈ.ఐ.డి. చక్కెర కర్మాగారం ఇక్కడి రైతుల నుంచి 35 వేల టన్నుల చెరకు తీసుకువెళ్లిందని రూ.9.50 కోట్లు రైతులకు చెల్లించిందని చెప్పారు. జిల్లాలో రైతులు పండించిన చెరకు చివరి టన్ను వరకు కొనుగోలు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసమే ప్రభుత్వం కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తోందని మంత్రి బొత్స చెప్పారు. ప్రజల చెంతకే పాలన తీసుకువెళ్లే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. భూములపై వివాదాలకు తావులేకుండా వందేళ్ల తర్వాత తొలిసారి రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వే చేయిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు పనుల కోసం ముఖ్యమంత్రి రూ.120 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. జిల్లాలో జైకా నిధులు రూ.175 కోట్లతో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పెద్దగెడ్డ, వెంగళరాయ సాగర్, ఆంధ్ర, వట్టిగెడ్డ, పెదంకలాం వంటి ప్రాజెక్టుల ఆధునీకరణ చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. 2004లో తన తండ్రి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన తోటపల్లి ప్రాజెక్టు పనులను ఆయన తనయునిగా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పూర్తిచేసేందుకు సంకల్పించారని మంత్రి బొత్స పేర్కొన్నారు. నాటి ప్రభుత్వాల హయాంలో చేపట్టిన పనులు మినహా మధ్యలో వచ్చిన ప్రభుత్వం ఎలాంటి పనులు చేపట్టకుండా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి మాట్లాడుతూ జిల్లా రైతాంగం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరుతుండటం ఎంతో సంతోషదాయకమన్నారు. జిల్లాలోని రైతాంగం కేవలం వరిపైనే ఆధారపడకుండా అధిక ఆదాయాన్నిచ్చే ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టిసారించాలని సూచించారు. రైతులు తమ భావితరాలకు, వారసులకు సారవంతమైన భూమిని అందించాలన్నా, పర్యావరణానికి మేలు చేయాలన్నా ప్రకృతి వ్యవసాయం వైపునకు మళ్లాలని కోరారు. తక్కువ పెట్టుబడితో రసాయనిక ఎరువులు వినియోగించకుండా వుండే ప్రత్యామ్నాయ సాగు విధానాల వైపు మళ్లాలని కోరారు. చేపట్టిన ప్యాకేజీ -1 పనుల ద్వారా బొబ్బిలి, పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 20,521 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు అన్నారు. కార్యక్రమంలో ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు అలజంగి జోగారావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకర్ రావు, సబ్ కలెక్టర్ భావన, బొబ్బిలి మునిసిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, పలువురు ఎంపిపిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో చెత్త ఆర్థిక మంత్రి యనమల

విజయసాయిరెడ్డి చెప్పారు. కేవలం రైతులే యాజమాన్యంగా ఉన్న సంస్థ ఇదన్నారు. అమూల్ ఇప్పటికే మదనపల్లిలో ఒక ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు.విజయవాడ, విశాఖపట్నంలో వచ్చే నెలలో ఆ యూనిట్లు ప్రారంభం అవుతాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పాడిరైతులకు మంచిరోజులు వచ్చాయని ఆయన అన్నారు అమూల్‌తో పోటీ వల్ల ప్రైవేట్ డెయిరీలుకూడా పాలసేకరణ రేట్లు పెంచక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడిం చారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు ఇకపై ఏపీలోనే ఉత్పత్తి అయిన పాలు, బాలామృతాన్ని పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు అమూల్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆయన గుర్తు చేశారు.

**దేశవ్యాప్తంగా టీనేజర్ల వ్యాక్సినేషన్ లో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానం**

కోవిడ్ నియంత్రణ చర్యల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సమర్థ పనితీరుకు నిదర్శనం ఇదని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా టీనేజర్ల వ్యాక్సినేషన్ లో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలిచిందని వెల్లడించారు. రాష్ట్రంలోని 15-17 ఏళ్ల వయసు పిల్లల్లో 99 శాతం మందికి కోవిడ్ వ్యాక్సిన్ మొదటి డోసు పూర్తి చేసిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను అత్యవసరంగా ఆసుపత్రికి తరలించేందుకు రేషన్ వాహనమే అంబులెన్స్ లా ఉపయోగపడిందని చెప్పారు. అంబులెన్స్ వచ్చేలోపు అత్యవసరంలో స్పందించి మహిళ ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించిన ఎండీయూ ఆపరేటర్ భాగ్యరాజ్ కు ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి అభినందనలు తెలిపారు.

## అన్నింటికీ సిద్ధపడే ఆందోళనకు దిగాం.. ఎవరికీ భయపడేది లేదు

ఉద్యోగులను రోడెక్కించే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని శ్రీకాకుళంలో ఉద్యోగులు విమర్శించారు. పీఆర్సీ జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఒంగోలులోని కలెక్టరేట్ ఎదుట మహిళా ఉద్యోగులు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రివర్స్ పీఆర్సీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.

## ఏపీ ప్రభుత్వ ట్రెజరీ ఉద్యోగులకు మెమోలు

ప్రకారం జారీ చేసిన హెచ్‌ఆర్ఏలో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలోని హెచ్‌వోడీ కార్యాలయ ఉద్యోగులకు 16 శాతానికి పెంచుతూ ఆదేశాలిచ్చింది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో పని చేసేవారికీ 16 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Opening Dt | Closing Date | Contact No |
|---|---|---|---|---|---|---|
| 1 | T.N.No.45/2021-22/EE-V(A)/DB, Dt:28-01-2022 | 15 Nos | Rs.126.22 Lakhs | 29-01-2022 | 02-02-2022 | 9948078507 |
| 2 | SH.T.N.No.44/2021-22/E.E-VI/DB, Dt:29-01-2022 | 11 Works | Rs.51.74 Lakhs | 31-01-2022 | 08-02-2022 | 8106532001 |
| 3 | T.N.No.26/2021-22/E.E-II(WS-M)/DB/Dt:28-01-2022 | 9 Works | Rs.110.51 Lakhs | 29-01-2022 | 14-02-2022 | 9948078503 |
| 4 | T.N.No.06/2021-22/EE(PD-II)/DB, Dt:29-01-2022 | 02(Two) | Rs.22.91 Lakhs | 29-01-2022 | 14-02-2022 | 0891-2746302 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner


# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ*



విశాఖపట్నం,( విజయ భాను న్యూస్ ) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ సచివాలయ కార్యదర్శిలకు ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి ఎల్లపువీధి 1, 2 సచివాలయాలను ట్రైనీ జాయింట్ కలక్టర్ అతిధి సింగ్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తో సందర్శించి, కార్యదర్శుల హాజరు పట్టీని, మూమెంట్ రిజిస్టర్ ను, డైరీలను పరిశీలించారు. సంక్షేమ పథకాల వివరాలను కార్యదర్శులకు సరిగ్గా తెలియక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలపై కార్యదర్శులు అందరికీ పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు వాటి గురించి వివరించగలరని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతున్న వారి వివరాలు తెలుగులో, ఇంగ్లీష్ లో నోటీస్ బోర్డులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే చేరువ అవ్వాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దానిని నిర్లక్ష్యం చేయరాదని కార్యదర్శులను హెచ్చరించారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలో పై అధికారులకు పంపి, వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కార్యదర్శులు అందరూ ఫీవర్ సర్వేలో పాల్గొనాలని, స్వచ్ఛ సర్వేక్షన్-2022 పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# అప్పన్న ను దర్శించుకున్న పలువురు వైసీపీ నాయకులు



సింహాచలం:శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు జీ వీ ఎం సి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మరియు ఏ పీ ఎడ్యుకేషనల్ మరియు వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్డెవలప్మెంట్ చైర్మన్ మళ్ళా విజయ్ ప్రసాద్ సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలుకగా అంతరాలయంలో పూజలు అనంతరం కప్పస్థంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకోగా వీరికి వైదికులు బేడా మండపంలో వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



# అసంఘటిత కార్మికులకు అండగా బీజేపీ

**- తాతపూడి ప్రదీప్ కుమార్**



మధురవాడ ( విజయ భాను న్యూస్ ) : అసంఘటిత కార్మికులకు బీజేపీ అండగా ఉంటుందని విశాఖపార్లమెంటరీ మైనార్టీ మోర్చాఅధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ అన్నారు. మహా విశాఖ జోన్ 2 పరిధి స్వతంత్ర నగర్ లోశనివారం అసంఘటిత కార్మికులకు మరియు రోజువారి కూలి పని చేసుకునే వాళ్ళకు విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆదేశాల మేరకు ఈ శ్రమ కార్డునమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ కార్డులు అందరకి అందేలా కృషి చేస్తున్నామని అందుకు వాళ్ల ఇళ్లకు వెళ్లి ఈ నమోదు ప్రక్రియ కార్యక్రమం చెప్పటామని అన్నారు, ఈ పథకాన్ని అసంఘటిత కార్మికులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత బండార్ అనిల్ కుమార్, విశాఖ పార్లమెంటరీ ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు ఎండ అప్పారావు, దుర్గాసిరాము తదితరులు పాల్గున్నారు.



**జగన్ అన్న ఇల్లు పట్టాలు పంపిణీ చేస్తున్న నరసన్న పేట మండలం ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ అన్నపూర్ణమ్మ,సర్పంచ్ శంకర్, సుడ ఛైర్మెన్ ప్రతినిధి కోరాడ గుప్త, ఏ ఏం సీ ఛైర్మెన్ దాలినాయుడు,ఎంపిడిఓ రవికుమార్, ఏం ఆర్ ఓ ప్రవళీక ప్రియ పాల్గొన్నారు.**

# మురుగు నీరు పారే విధంగా కాలువలు నిర్మించండి

విశాఖపట్నం :- 84వ వార్డు పరిధిలోని కొప్పాకలో కాలువలోని మురుగు నీరు పారే విదంగా ప్రతిపాదనలు సిద్దం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి జోన్ 84వ వార్డు పరిధిలోని పాట్నాం వీధి, లక్ష్మీనారాయణ వీధి, కొప్పాక తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ ఎం. చిన్నతల్లితో కలిసి పర్యటించారు. లక్ష్మీనారాయణ వీధిలో మురుగు కాలువ సరిగా లేనందున, దానిని నిర్మించాలని కార్పొరేటర్ తెలుపగా, సదరు కాలువ మంజూరు చేయడమైనది, త్వరలో పూర్తి చేయిస్తామని తెలిపారు. పాట్నాం వీధిలో ఉన్న స్కేటింగ్ పార్కును ఆధునీకరించి, లైటింగ్, వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, గ్రీనరీ వంటి పనులు చేపట్టాలని, కొప్పాకలో మురుగు నీరు పోయే మార్గము లేదని, త్రాగు నీటి సమస్య ప్రధానంగా ఉందని, కొళాయిలు లేవని స్థానిక కార్పొరేటర్ తెలపగా ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ, వార్డులోని కొప్పాకలో సరిగా మురుగు నీరు పోయేందుకు, మురుగు కాలువను ప్రధాన రహదారికి అనుసంధానం చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం.

# జగన్నాథ స్వామి ఆలయ టెస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారం



గాజువాక : ( విజయ భాను న్యూస్ ): జీవీఎంసీ 79వ వార్డు పరిధిలో గల శ్రీ జగన్నాథస్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ కృషి చేయాలని కోరారు. ముందుగా 79వ వార్డ్ వైఎస్ఆర్సిపి ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మి నాయుడు , 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ పాల్గొని దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వుల ప్రకారం జగన్నాథ స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా జెర్రిపోతుల సోము నాయుడు (సమరం), కమిటీ సభ్యులు వి.దేవరాజ్, గెద్దాడ సత్యవతి, సన్యాసమ్మ, పచ్చారి ప్రభావతి, గల్లా శ్రీనుబాబు, గురు సంతోష్ కుమార్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో గురు మోహన్, గుర్రం శ్రీను, మామిడి శ్రీను , మామిడి సోము నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE XII th ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**M.O.P 105/2021**

**BETWEEN:**
**G.Siva Prabhavathi & Others ....Petitioners**
**AND:**
**Md.Afsar Khan & Others ...Respondents**

**NOTICE**

**R1: Md.Afsar Khan S/o. Malijan Khan**
Driver, H.No.8-70, Old Building
Bachupally, Bollaram, Hyderabad.
**R2: Vasudevan Sundareswaran S/o. A.Sundareswaran**
Owner of Vehicle No.T.S.07UA3034
D.No.2-236, Palgutta, Kandewada
Chevella, Ranga Reddy, Telangana.

పై నెంబరు కేసును యిందలి పిటిషనర్లు, జి.సుబ్బారావు గారు మోటారు యాక్సిడెంటు నందు చనిపోయిన కారణంగా నష్టపరిహారం **రూ.25,00,000/-లు** నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు కేసు నందు R1&R2 అయిన మీకు ఎన్ని సార్లు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే.04-02-2022 దీని** వాయిదా అయి ఉన్నది. కావున, **తే.04-02-2022 దీన ఉ10.30ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

BY COURT ORDER

VISAKHAPATNAM
DT.25-01-2022

**SK.SAFI**
ADVOCATE
RAMNAGAR, VIZAG-2.
CELL NO.99662 55059


## కొత్త జిల్లాల ఏర్పాటు చేయడంపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మాకవరపాలెం : ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేలా కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తూ నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆధ్వర్యంలో శనివారం మాకవరపాలెంలో వైసిపి నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల ఏర్పాటు వల్ల ప్రజలకు పరిపాలన మరింత చేరువ అవుతుందన్నారు.

# 22వ వార్డులో కొత్త వెలుగులు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): జీవీఎంసీ స్థానిక 22వ వార్డులో చీకటి సమస్యలకు మోక్షం కలిగింది. వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చొరవతో కొత్త వీధి దీపాల కాంతులు విరజిమ్మాయి. ఎన్నో ఏళ్లుగా చీకటిలో మగ్గుతున్న వార్డులోని పలు ప్రాంతాల్లో 30 వీధి దీపాలను ఏర్పాటు చేశారు. మంగాపురం కాలనీ కూడలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నూతన రింగ్ పోల్ హైమస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. శనివారం ఈ దీపాలను మూర్తి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో చాలా ప్రాంతాల్లో లైట్లు లేక చీకటిలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవీఎంసీ దృష్టికి వార్డు సమస్యలు తీసుకెళ్లి పరిష్కరానాకి చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా రాజీవనగర్, నేతజినగర్, పీతలవానిపాలెం, మంగాపురం కాలనీ, రేసపువానిపాలెం, సిద్దార్ధనగర్ తదితర ప్రాంతాల్లో 30 లైట్లు వేశామని తెలిపారు. మంగాపురం కూడలిలో రింగ్ పోల్ వేసి హైమస్ట్ లైట్లు వేశామని చెప్పారు. శివాజీపాలెం, పీతాలవానిపాలేనికి చెందిన ఇసుకతోట స్మశానవాటికలో రింగ్ పోల్, హైమస్ట్ లైట్ల మరమ్మతులు చేపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, గోవింద్, ఎమినేట్స్ కార్యదర్సులు ప్రసాద్, హేమంత్, కార్తీక్, రవితేజ, తరుణ్, సత్యకళ, సుజాత, జనసేన నాయకులు పెసల శ్రీను, పీతల భాను, పీతల చిన్నబాబు, రవి పాల్గొన్నారు

# సచివలయాలతో ప్రజలకు ఎంతో ఉపయోగం...

**శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ**



అనంతగిరి, విజయభాను న్యూస్ : సచివాలయాలతో ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందని.. వీటి వలన ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శనివారం మండలం లో అనంతగిరి,చిలకలగెడ్డ, అనంతగిరి,సచివాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు సుదూరంగా ఉండేవని ఇప్పుడు సచివాలయాల వలన. ప్రభుత్వ సేవలు సులభతరం అయినట్లు చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే జీలుగులపాడు రహదారి లో గొస్తని నదిపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. త్వరగ వంతెన పనులు ప్రారంభించి రవాణా కష్టాలు గట్టెక్కించనున్న ట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు,సేవలనువినియోగించుకోవాలని తెలిపారు. పార్టీ లకు అతీతంగా జగన్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలవేణి జడ్పీటీసీ దీసరిగంగరాజు, ఎంపీటీసీ మిత్తుల, గిరిజన సంక్షేమ ఎస్ ఈ శ్రీనివాస్ , వైసీపీమండలపార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, వైసీపీ సీనియర్గం నాయకులు శెట్గిగంగా ధరస్వామి స్తానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు,



# స్పందన వినతులను సత్వరమే పరిష్కరించాలి

శ్రీకాకుళం : స్పందన వినతులపై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్లు డా.కె.శ్రీనివాసులు, ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పెండింగులో ఉన్న వినతులపై సత్వరమే చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ఎప్పటి కపుడు సమీక్షలు నిర్వహిస్తున్నారని, కావున అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న స్పందన వినతులపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని సంయుక్త కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సిలు మాట్లాడుతూ రెవిన్యూ, మార్కెటింగ్, పంచాయతీ రాజ్, గ్రామ,వార్డు సచివాలయాలు, గృహ నిర్మాణం, వ్యవసాయ, పోలీస్, పౌరసరఫరాలు, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలలో అధిక సంఖ్యలో వినతులు పెండింగులో ఉన్నాయన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మరింత చేయూత అవసరం

ప్రధాన కార్యనిర్వహణాధికారి(సీఈఓ)గా పరాగ్ అగర్వాల్ నియమితులైన దరిమిలా అంతర్జాతీయ కార్పొరేట్ నాయకులుగా రాణిస్తున్న భారత సంతతి వారి సంఖ్య 21కి చేరింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎడోబ్, నోకియా, మోటరోలా, మాస్టర్ కార్డ్, పెప్సీ, జిరాక్స్, నోవార్టిస్, షానెల్ వంటి బహుళజాతి సంస్థలకు భారతీయులే సారథులు. వారిలో సత్యా నాదెళ్ల, శంతను నారాయణ్, యెల్లిపెద్ది పద్మశ్రీ వారియర్ (చైనా అంకుర పరిశ్రమ నియో సీఈఓ), అశోక్ వేమూరి(జిరాక్స్) వంటి తెలుగువారు ఉన్నారు. అందుకే అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో ఆంగ్లానికి దీటుగా తెలుగు, హిందీ భాషలు వినిపిస్తుంటాయని ప్రతీతి. ప్రస్తుతం ఫార్చ్యూన్ 500 సంస్థల్లో 30శాతం, హైటెక్ కంపెనీల్లో పది శాతం భారతీయుల నేతృత్వంలో పనిచేస్తున్నాయి. వారితో పాటు నాసా శాస్త్రవేత్త స్వాతీ మోహన్, అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్) సంస్థ తొలి మహిళా ప్రధాన ఆర్థికవేత్త గీతా గోపీనాథ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్యా స్వామినాథన్ తదితరులూ భారతీయుల ప్రతిభను దిగంతాలకు వ్యాపింపజేస్తున్నారు. భారతీయ వైద్యులు, ఇంజినీర్లు బ్రిటన్, అమెరికాలకు పెద్దయెత్తున వలసవెళ్ళడం మొదటి నుంచీ ఉన్నదే. కానీ, ఇప్పుడు భారతీయ సంపన్నులూ పాశ్చాత్య దేశాలకు వలసపోతున్నారు. విదేశాల్లో స్థిరపడిన ఉన్నత విద్యావంతులు మాతృభూమికి తిరిగివచ్చేది లేదంటున్నారు. మేధావలస దీర్ఘకాలంలో దేశానికి చేటుచేస్తుందన్నది యథార్థం.

గడచిన ఆరేళ్లలో తొమ్మిది లక్షల మంది భారతీయులు స్వదేశీ పాస్‌పోర్టును వదులుకున్నారని కేంద్ర ప్రభుత్వం గత నెలలో పార్లమెంటుకు నివేదించింది. వారిలో 40 శాతం అమెరికాలో స్థిరపడ్డారు. ఆస్ట్రేలియా, కెనడాలు ఆ తదుపరి గమ్యస్థానాలుగా నిలుస్తున్నాయి. 2020నాటి ఐరాస ప్రపంచ వలసల నివేదిక ప్రకారం ప్రస్తుతం 1.75 కోట్లమంది భారతీయులు విదేశాల్లో నివసిస్తున్నారు. 2019, 20 సంవత్సరాల్లో 12 వేల మందికి పైగా భారతీయ కోటీశ్వరులు విదేశాలకు వలసవెళ్ళారని అంచనా. వారిలో చాలామంది గోల్డెన్ వీసా సదుపాయాన్ని వినియోగించుకున్నారు. అమెరికా, గ్రీస్, స్పెయిన్, పోర్చుగల్, మాల్టా తదితర దేశాల్లో ఇళ్లు, స్థిరాస్తులు కొన్నవారికి లేదా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టినవారికి ఆ వీసా మంజూరు చేస్తారు. ఆయా దేశాల్లో నివాస హక్కు, ఉత్తరోత్రా పౌరసత్వాలకు అది రాచబాట పరుస్తుంది. ఐరోపా సమాఖ్య(ఈయూ) సభ్యదేశాలైన పోర్చుగల్, స్పెయిన్, ఇటలీ దేశాల నుంచి గోల్డెన్ వీసా పొందినవారికి షెంజెన్ వీసా లభిస్తుంది. దానివల్ల వారు 26 దేశాల్లో స్వేచ్ఛగా రాకపోకలు సాగించవచ్చు. పోర్చుగల్, గ్రీస్ వీసాలు ఉన్నవారు ప్రపంచంలో 84 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. సాధారణంగా ఈ సదుపాయాలను సంపన్నులు మాత్రమే సద్వినియోగం చేసుకోగలరు. ఉన్నత విద్యావంతులు మాత్రం పాశ్చాత్య దేశాల్లో మంచి ఉద్యోగాలు లభిస్తాయని, ఆపైన అక్కడే స్థిరపడవచ్చనే తలంపుతో వలస వెళు న్నారు. ప్రస్తుతం 31.2 లక్షలమంది భారతీయ ఉన్నత విద్యావంతులు విదేశాల్లో పనిచేస్తున్నారని సంపన్న దేశాల సంఘం ఓఈసీడీ తెలిపింది. వారిలో చాలామంది కాలక్రమంలో సీఈఓలుగా ఎదుగుతారు. శాస్త్రవేత్తలుగా రాణిస్తారు. 1989-2000 మధ్యకాలంలో దిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ నుంచి పట్టభద్రులైన వారిలో 54 శాతం దాకా అమెరికాలో స్థిరపడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లోగడ వెల్లడించింది. అంతర్జాతీయ కంపెనీలకు భారతీయ ఐఐటీలు సాంకేతిక నిపుణులను, సీఈఓలనూ సరఫరా చేయడం ఇటీవల అధికమైంది. స్వదేశంలో సరైన అవకాశాలు దొరకడం లేదు కాబట్టి విదేశాలకు వెళ్ళి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనే తపన భారతీయుల్లో చిన్న వయసు నుంచే మొదలవుతోంది. అందువల్లే 1996-2015 మధ్య కాలంలో 10, 12వ తరగతుల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన వారిలో సగంమంది విదేశాల బాటపట్టారని ఒక అధ్యయనంలో వెలుగుచూసింది. విదేశాల్లోని ఉద్యోగావకాశాలను భారతీయ యువత అందిపుచ్చుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపట్టాయి. వలసలను సులభతరం చేయడానికి మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ ప్రభుత్వాలు పాస్‌పోర్టుల జారీ విధానాన్ని సరళీకరించాయి. అలా నైపుణ్యం కలిగినవారితోపాటు సాధారణ కార్మికులూ విదేశాలకు వెళ్ళి, తమ సంపాదనలో సింహభాగాలను మాతృభూమికి పంపుతున్నారు. వలసదారులు 2021లో భారతదేశానికి పంపిన మొత్తం 8,700 కోట్ల డాలర్ల(రూ.6.40 లక్షల కోట్లు)కు పైమాటే. ఉన్నత నైపుణ్యాలు కలిగిన ప్రతిభావంతుల వలస వల్ల దేశానికి లాభం కన్నా నష్టమే ఎక్కువ. దాన్ని గుర్తించిన కేంద్రం- స్వదేశంలో పరిశోధన వసతుల అభివృద్ధి, భారతీయ శాస్త్రవేత్తలకు ఆర్థిక సాయం, విదేశాల నుంచి తిరిగివచ్చే శాస్త్రజ్ఞులకు మంచి అవకాశాల కల్పన వంటివి ఆరంభించింది.

## అహింసాత్మక విధానాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్ముడు

**- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్**

అమరావతి (విజయభాను న్యూస్) : దేశవ్యాప్తంగా షహీద్ దివస్‌గా కూడా జరుపుకునే అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ జాతిపిత మహాత్మా గాంధీజీకి వినయపూర్వక నివాళి ప్రకటించారు. 1948 జనవరి 30న బిర్లా హౌస్‌లో జరిగిన ప్రార్థనా సమావేశంలో జాతిపిత మహాత్మా గాంధీ హత్యకు గురయ్యారన్నారు. పరాయి పాలన నుండి మాతృభూమిని విడిపించడానికి స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు సైతం ఈ సందర్భంగా దేశం నివాళు లర్పిస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ నేతృత్వంలో సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం తదితర ఉద్యమాలు రక్తపాత రహితంగా సాగాయన్నారు. బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విముక్తి చేయాలన్న లక్ష్యంతో అనేక గొప్ప ఉద్యమాలకు గాంధీజీ నేతృత్వం వహించారన్నారు. మహాత్మా గాంధీ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాసనోల్లంఘన ఉద్యమానికి నాయకత్వం వహించారని, గాంధీజీ ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించగా, ఉప్పు పన్నుకు నిరసనగా సబర్మతీ ఆశ్రమం నుండి గుజరాత్‌లోని దండి వరకు పెద్ద సంఖ్యలో ప్రజలను నడిపించారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ చేసిన కృషి మాటల్లో చెప్పలేమన్న గవర్నర్ ఇతర స్వాతంత్ర్య సమరయోధులతో కలిసి, బ్రిటీష్ వారిని భారతదేశం విడిచి వెళ్ళాలని శాంతియుత విధానాల ద్వారా వత్తిడి తీసుకు వచ్చారని వివరించారు. గాంధీజీ ఎజెండా, విధానాలు అహింసాత్మకమైనవి కాగా, ఆయన సందేశాలు దేశంలోని మిలియన్ల ప్రజలకు స్ఫూర్తిదాయ కంగా నిలిచాయన్నారు.



అమరవీరుల దినోత్సవ వేళ మహాత్మా గాంధీ, ఇతర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడమే నిజమైన నివాళి అన్నారు. ప్రబలంగా ఉన్న ఓమిక్రాన్ వేరియంట్‌పై మరింత అప్రమత్తంగా ఉండాలని గౌరవ గవర్నర్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కుటుంబ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా, వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, అన్ని జాగ్రత్తలతో సముచితమైన ప్రవర్తనకు కట్టుబడి ఉండాలని గవర్నర్ అన్నారు. ఈ మేరకు రాజ్ భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఆహార ఉత్పత్తుల పరిశ్రమ సహకారం ఔత్సాహికులకు ప్రోత్సాహం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్,(పి ఏం ఎఫ్ ఏం సీ) ద్వారా ఆహార సంబంధిత పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు, కొత్త పరిశ్రమలు స్థాపించేం దుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం ఇస్తున్నట్లు నలంద విద్యా సంస్థల చైర్మన్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక గ్రీన్పార్క్ హోటల్లో ఔషధ పారిశ్రామికవేత్తలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నలంద విద్యా సంస్థల వైస్ చైర్మన్ విజయ సారథి రెడ్డి తో కలిసి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల వారీగా ఆహార ఉత్పత్తుల పరిశ్రమ స్థాపించేందుకు జిల్లాల వారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విశాఖలోని ఎలైన్స్ హోటల్ మేనేజ్మెంట్ సంస్థ ద్వారా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటి 8వ తరగతి కనీస విద్యార్హత కలిగిన యువతీ యువకులు, రైతులు ,స్వయం సహాయక బృందాలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొత్తగా పరిశ్రమల ఏర్పాటు చేయాలి అనుకునే వారికి శిక్షణతో పాటు రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు. ప్రాజెక్టు వ్యయంలో 30 శాతం వరకు రాయితీ కూడా ఉంటుందన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ సప్తగిరి రెడ్డి 9 398941640నెంబర్లో సంప్రదించాలని కోరారు.



## జాతీయస్థాయి చిత్రలేఖనం విజేతకు ఎంపీ ఎం.వి.వి అభినందనలు

మద్దిలపాలెం (విజయభాను న్యూస్): నగరానికి చెందిన వి. జై వర్ధన్ కి భారతీయ కళా సమ్మన్-2021 అవార్డు ప్రకటించారు. నేవీ చిల్డ్రన్ స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న ఈ బాలుడు జాతీయ స్థాయిలో చిత్ర లేఖనం పోటీ లలో పలు బహుమతులు, బంగారు పతకాలు సాధించాడు. ఇతని ప్రతిభ గుర్తించిన సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ అండ్ రిసెర్చ్ (పుణె) సంస్థ ఈ బాలునికి ఈ అవార్డు ప్రకటించింది. ఈమేరకు లా సన్స్ బే కాలనీ లో గల ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ క్యాంప్ కార్యాలయం లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపీ చేతుల మీదుగా జై వర్ధన్ అవార్డు అందుకున్నాడు. అనంతరం ఎంపీ గారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటుగా కలల్లో కూడా రాణించాలని కోరారు. జై వర్ధన్ కి అభినదనలు తెలిపారు.



## కవి సమయం

### మధుర భాషణం

**మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం**
**ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట**
**వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం**
**జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి**
**ప్రేమతో కూడిన మధురమైన పలుకులు**
**నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి**
**మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు**
**అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు**
**కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి**
**మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును**
**మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు**
**మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం**
**అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు**
**ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు**
**మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం**
**మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం**

**...కవిత రచన**
**సి . ప్రతాప్**

## పంచాంగం

| తిథి : ఏకాదశి రా. 8.40 జ్యేష్ఠ<br>తె. 2.51 ఉ.వ. 9.41ల 11.11 | ఆదివారం<br>30-01-2022 |
|---|---|

a **మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిధునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రెజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

## సంకీర్తన

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# నూతన జిల్లాలతో దశాబ్దాల కలలు సాకారం

- రాష్ట్ర అభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం
- గోకుల్ పార్క్ వద్ద నుండి ఆర్.కె బీచ్ కాళీమాత ఆలయం వరకు భారీ ర్యాలీ
- ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్






విశాఖ వన్ టౌన్ ( దక్షిణం)(విజయభాను న్యూస్) : నూతన జిల్లాలతో దశాబ్దాల కలలు సాకారం అయ్యాయని సమస్యలు ఇక సత్వరమే పరిష్కారం జరుగుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి, మాట తప్పని మడమ తిప్పని మహా నాయకుడు, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలోని ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసి సీఎం చరిత్ర సృష్టించిన సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 29వార్డ్ గోకుల్ పార్క్ వద్ద నుండి ఆర్.కె బీచ్ కాళీమాత ఆలయం వరకు సుమారుగా 900మంది కార్యకర్తలతో కేరళ డప్పులు, పులి వేషాలు, ఒంటె, కోలాటం, తీన్మార్, కోబ్రా డాన్స్, ముస్లిం ఫకీరు వేషాదారణలు, కుల వేషధారణలతో, సన్నాయి మేళాలు తో విభిన్న కళా నుత్యాలతో కోలాహలంగా పండుగ వాతావరణం తలపించేలా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ నేడు పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజిస్తున్న ఆంధ్ర రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేసారు. ఇందులో భాగంగా అనంతరపుం జిల్లాలో అధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తిని శ్రీ సత్యసాయి జిల్లాగా ఏర్పాటు చేయడం చాలా సంతోషించ తగ్గ విషయం. దివంగత మహా నేత ఎన్టీఆర్ గొప్పతనాన్ని గుర్తించి రాజకీయాలకు అతీతంగా ఆయన పేరును కృష్ణా జిల్లాకు పెట్టిన గొప్ప మనసున్న నాయకులు మన సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అంటూ సమావేశంకు విచ్చేసిన మహిళలు , నాయకులు, కార్యకర్తలు, స్టూడెంట్స్ తో కలిసి సీఎం జగనన్న చిత్రపటానికి పాల అభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి .

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఏం వి వి సత్యనారాయణ, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఛైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ రెల్లి కుల ఛైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, విశాఖ జిల్లా గ్రంథాలయ ఛైర్పర్సన్ రమాదేవి, ఎస్ కె ఏం ఎల్ ఛైర్పర్సన్ కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు ఉరికూటి నారాయణ రావు, చెన్నా జానకిరామ్, తోట పద్మావతి, కోడూరు అప్పలరత్నం, ఆళ్ల లీలావతి, కందుల నాగరాజు, బిపిన్ కుమార్ జైన్, వార్డ్ ప్రెసిడెంట్ లు దసమంతుల మాణిక్యాలరావు, మాసిపోగు రాజు, జుబేర్, సంకాబత్తుల సన్యాసి రావు, అలుపన కనకరెడ్డి, దొడ్డి బాపు ఆనంద్, బత్తిన నవీన్, రంది గోపి, సర్వేశ్వర రెడ్డి, మూలే రామిరెడ్డి, వివిధ శాఖల స్టేట్ డైరెక్టర్ లు పీతల వాసు, అమ్మాజీ, కాకి పద్మ, రీసు అనురాధ, సకళాబత్తుల ప్రసాద్, కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మీ, నాగమణి, ట్రస్టీ మీసాల అశోక్, స్టేట్ నాయకులు మాన్యాల శ్రీనివాస్ , ఆదివిష్ణు, మారోజు శ్రీనివాస్, కోరాడ సురేష్, బొడ్డేటి ప్రసాద్, మాదాబత్తుల రమేష్, బేవర మహేష్, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జుబేర్ ఖాన్, సౌత్ ఎస్.సి సెల్ ప్రెసిడెంట్ బోనీ దేవా, జిల్లా నాయకులు లండా రమణ, లింగం శ్రీను, బొగ్గు శ్యామ్, ఆళ్ల శ్రీను, ఖాజావల్లి, తాతబ్బాయి, కండిపిల్లి సతీష్, కిషోర్, నౌషాద్, డి. చిన్ని, బాబుల్ శ్రీను, కోన శంకర్, రవితేజ, సాగర్, గనగళ్ల రామరాజు, సారిపల్లి, శ్రావణ్, కోటి, ఊర్వశి, అరుణ శ్రీ, మహిళా వార్డ్ ప్రెసిడెంట్స్ , వందల సంఖ్యలో వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు ఎమ్మెల్యే ధర్మానకు ఆహ్వానం



శ్రీకాకుళం (విజయభాను న్యూస్): ఫిబ్రవరి 8వ తేదీన అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవస్థానములో నిర్వహించనున్న రథసప్తమి ఉత్సవ వేడుకలకు శ్రీకాకుళం శాసనసభ్యులు, మాజీమంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావుకి, యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడుకి సూర్య దేవాలయం కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆహ్వానం పలికారు. శనివారం ఉదయం పెద్దపాడు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మానని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్య దేవాలయంలో జరిగే ఏర్పాట్లను, తదితర విషయాలను ఎమ్మెల్యే ధర్మానకి వివరించారు.

ఆహ్వానించిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ, ఈవో హరిసూర్య ప్రకాష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మండవిల్లి రవికుమార్,అంధవరపు రఘు, మన్మధరావు, పైడి భవానీ, యమిజాల గాయత్రీ, ఆలయ సిబ్బంది వడ్డీ ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



**పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకర ఆదినారాయణ రావు ను తెలుగుదేశం పార్టీ నాయకులు విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్ల శ్రీనివాస రావు ,దక్షిణ నియోజక ఇన్ ఛార్జి గండి బాబ్జీ ,విశాఖ పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్,ప్రచార కార్యదర్శి యల్లపు శ్రీనివాస రావు,29 వ వార్డ్ అధ్యక్షులు బొట్ట పరదేశి యాదవ్ లు ఆదినారాయ రావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డ్ ప్రదాన కార్యదర్శి సారిపిల్లి ఉదయ్ భాస్కర్ , మరియు వార్డ్ సీనియర్ కార్యకర్తలు జోగ మూర్తి,సారిపిల్లి వెంకట దుర్గాప్రసాద్, జోగ శ్రీకాంత్, M వెంకట రావు తదితరులు పాల్గొనారు.**

## పౌర హక్కుల దినోత్సవం?

అరకులోయ (విజయభాను న్యూస్) మండలంలోని పద్మాపురం పంచాయతీ యండ పలి వలస లో శనివారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు తమకు ఉన్న హక్కులను వినియోగించుకోవాలని అత్యాచారాలు మానభంగాలు వంటి వివిధ అభివృద్ధి దిశగా తమ హక్కులను చూసుకోవాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఇటువంటి హక్కులు వినియోగించుకోవడానికి తెలియపరచాలని ఆమె తెలిపారు మనకున్న హక్కులను వినియోగించుకోవడానికి బ్రతకటానికి ప్రభుత్వం కల్పించిన ఇటువంటి హక్కులను వినియోగించుకొని అభివృద్ధి బాటలో నడవాలని ఆమె కోరారు అలాగే మండల అభివృద్ధి అధికారి ప్రభుత్వం ఇస్తున్న టువంటి సంక్షేమ కార్యక్రమాల్లో తమకు ఉన్న హక్కు తమ వినియోగించుకొని అర్జీ రూపంలో అధికారులకు తెలిపిన తమ కావలసినటువంటి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా మీరు వినియోగించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో అరకులోయ డిప్యూటీ తాసిల్దార్ దన్ను వీఆర్వో వెంకటే ష్. సా యిబాబాలు పంచాయితీ సెక్రెటరీ రాంబాబు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు సత్వర సేవలే సీఎం జగన్ లక్ష్యం

- జిల్లాల పునర్ వ్యవస్థీకరణను స్వాగతిస్తూ యువజన విభాగంతో భారీ ర్యాలీ చేపట్టిన కె కె రాజు







సీతమ్మధార /మురళీ నగర్ (విశాఖ నార్త్)(విజయభాను న్యూస్) : జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచే ప్రక్రియ చేపట్టిన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త%డ%రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు యువజన విభాగం సమక్షంలో పార్టీ కార్యాలయం నుండి బిర్లా జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ యువజన అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికార వికేంద్రీకరణే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని అమలుచేస్తూ ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు.75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ నాయకుడు చేయనటువంటి విధంగా 2019 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వార్డు, గ్రామ వాలంటీర్ వ్యవస్థ మరియు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి తద్వారా ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు మరియు పౌర సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు చురగొంటు ఇప్పుడు పరిపాలనా సౌలభ్యం కోసం 13 జిల్లాలు గా ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరణ చేయడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు.అదే విధంగా పార్టీలు అతీతంగా మరి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరు కృష్ణ జిల్లాకు పెట్టడం,మన్యం ప్రజలను గౌరవిస్తూ అల్లూరి సీతారామరాజు పేరును జిల్లాగా ప్రకటించడం శుభ సూచకమని అన్నారు.మన విశాఖ జిల్లా త్వరలో పరిపాలనా రాజధాని కాబోతుంది అని కె కె రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ, వి. ప్రసాద్, కె. అనిల్ కుమార్ రాజు, రేయ్యి వెంకట రమణ, చల్లా రజిని,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు నీలి రవి,పి.సునీత,పైడి రమణ,కె.పి రత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కిరణ్ రాజు,ఆళ్ళ శ్రీను,షేక్ బాబ్జి,బి.గోవింద్ , హరి పట్నాయక్, గంగ మహేష్ ,పెడాడ రమణి కుమారి, నంబళ్ల రాజేష్,సునీల్, చిన్న, వసంతల అప్పారావు,పద్మ, సుజాత, రవణమ్మ , ఎం.లక్ష్మి,పావని, కె.సుశీల,రత్నం,సతీష్, సంతోష్, గానేష్, వార్డు యూత్ ప్రెసిడెంట్లు మరియు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెడీక్యూరితో పాదాలకు అందం



ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో దూరం నడుస్తుంటాం. దాంతో పాదాలు ఎంతో అలసి పోతుంటాయి. అంతేకాకుండా కొంతమందికి పాదాలు పగిలి నలుగురిలో కలిసినప్పుడు ఆ పాదాలను దాచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాకాకుండా వాటిపై కొంచెం శద్ధతీసుకుంటే ఎంతో అందంగా తయారవుతాయి. అప్పుడు ఇతరుల ముందు పాదాలను దాచుకునే దుస్థితి రాదు. మీ పాదాలను అందంగా మలుచుకునేందుకు కొన్ని చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం...అందమంటే ముఖము చక్కగా ఉంటే చాలదు. పాదాలను కూడా అందంగా ఉండాలని కోరుకుంటున్నారు నేటి ఆధునిక యువతులు. వీరి అభిలాషకు తోడుగా నగరాలలో అనేక పెడీక్యూర్ సెంటర్లు వెలిశాయి. కానీ, ఇంట్లోనే ఉండి కొన్ని చిట్కాలను పాటిస్తే సెంటర్లకు పోకుండా మనమే మన పాదాలను అందంగా చేసుకోవచ్చు.

**కాలంతో పనిలేదు...**

పాదాలను ఎండాకాలంలోనే సంరక్షించుకోవాలనే రూలేంలేదు. అన్ని కాలాల్లోనూ శ్రద్ధతీసుకున్నప్పుడే అవి అందంగా తయారవుతాయి. అందుకోసం ఇంట్లోనే తయారుచేసుకునే పదార్థాలతోపాటు, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వారానికి ఒక అరగంట సమయం మీ పాదాలకోసం కేటాయిస్తే చాలు అందమె%నా పాదాలు మీసొంతం. రోజుకు కొన్ని నిమిషాలు మీ పాదాలపై మీ దృష్టి సారించాలి.

**స్మూత్‌గా తయారవుతుంది...**

ఒక ప్లాస్టిక్ బౌల్‌లో గోరువెచ్చని నీటిలో సాఫ్ట్‌నెస్ కోసం కొన్ని చుక్కల 'చామోమైల్' వేయాలి. తరువాత పాదాలను అందులో పదినిమిషాల పాటు అందులో ఉంచాలి. తరువాత తీసి టవల్‌తో తుడిచేస్తేచాలు మీ పాదాలు ఎంతో నునుపుగా తయారవుతాయి. ప్యూమిక్ స్టోన్‌ను నీటిలో ఒక నిమిషం పాటు ఉంచి ఆ రాయితో పాదాల చర్మాన్ని సున్నితంగా రుద్దాలి. అప్పుడు చర్మంపై ఉండే మృతకణాలు చనిపోయి సాఫ్ట్ అండ్ స్మూత్‌గా తయారవుతాయి. మాయిశ్చరె%జింగ్‌క్రీమ్‌గానీ, ఆయిల్‌తో గానీ మీ పాదాలన మర్థనా చేసుకుంటే మీ పాదాలకు విశ్రాంతి కలుగుతుంది. అంతేకాకుండా తిరిగి ఉత్తేజంగా తయారవుతుంది.

**అపుడే అందం వస్తుంది...**

మీరు కాలిగోళ్లకు పాలిష్ వేయాలను కున్నప్పుడు ముందుగా గోరును శుభ్రపరుచుకోవాలి. ఇందుకోసం నెయిల్‌పాలిష్ రియూవర్‌ను ఉపయోగించవచ్చు. రిమూవర్‌ను ఉపయోగించిన తరువాత టవల్‌తో పూర్తిగా శుభ్రపరిచిన తరువాతే పాలిష్ వేసుకోవాలి. అప్పుడే అందం వస్తుంది. పాలిష్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ చర్మానికి తాకకుండా చూసుకోవాలి.

లేదంటే ఎంతో కష్టపడి వేసుకున్నా అందంగా కనిపించదు. ఈ విషయ గుర్తించుకోవాలి. ఎందుకంటే చాలా మంది నెయిల్ పాలిష్ వేసుకుంటే చుట్టుపక్కల చర్మానికి కూడా పెయింట్ అయివుంటుంది. నెయిల్ పాలిష్‌ను రిమూవ్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా చేయాలి. ఇలా వారానికి ఒక సారి మీపాదాలపై శ్రద్ధుఉంచితే అందమైన పాదాలు మీ సొంతం అవుతుంది.




# ఇలా చేస్తే.. సంతోషం మీవెంటే..

సంతోషం, కోపం, బాధ, ఆందోళన వంటి అనేక భావనలు మనలో సహజంగా కలుగుతాయి. వీటన్నింటికీ మన మెదడులోని రసాయనాలే కారణం. ఈ విషయం శాస్త్రీయంగా నిరూపణ అయిన అంశం. మెదడులో విడుదలయ్యే నాడీ రసాయనాల వల్లే సంతోషం కలుగుతుంది కాబట్టి ఈ రసాయనాలను అదుపులో పెట్టుకుంటే ఎక్కువ ఆనందంగా ఉండొచ్చనేది శాస్త్రవేత్తల మాట. మన చుట్టూ ఉండే పరిస్థితులు, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటివి ఒత్తిడికి గురిచేస్తాయి. ఫలితంగా ఆనందం దూరమవుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో మెదడులో హ్యాప్పీ కెమికల్స్ విడుదలయ్యేలా చూసుకుంటే మళ్లీ సంతోషాన్ని తిరిగి పొందవచ్చు. ఆనందాన్నిచ్చే రసాయనాలు విడుదలయ్యేందుకు ఏం చేయాలో.. దీనివల్ల సంతోషాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం..

**చల్లని నీటితో..** ఇది రోజూ క్రమం తప్పకుండా చేసేపనే. చల్లని నీరు తీసుకుని కాస్త ముఖంపై చల్లుకోండి. దీనివల్ల గుండె వేగం తగ్గి, వేగస్ అనే ఓ కీలకమైన నాడీ సంబంధిత నరం ఉత్తేజితమవుతుంది. ఫలితంగా గుండె పనితీరు మెరుగుపడుతుంది. కండరాలు ఎక్కువగా ఆక్సిజన్‌ను వినియోగించు కుంటాయి. వేగస్ ఉత్తేజితమైతే జీర్ణవ్యవస్థ కూడా బాగా పనిచేస్తుంది. మన మూడ్‌ని, ఆలోచనల్ని మార్చేందుకు పరోక్షంగా ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

**సన్నిహితులతో మమేకం..**మూడ్ బాగోలేనప్పుడు ఒంటరిగా, ఒకే ప్లేస్‌లో ఉండడం మంచిది కాదు. వీలైనంత వరకు మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రయత్నించండి. లేదా ఏదైనా బుక్‌స్టోర్, కాఫీ షాప్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి పబ్లిక్ ప్లేసెస్‌కు వెళ్లండి. అక్కడి వారితో సంభాషించండి. ఇలా ఇతరులతో సరదాగా మాట్లాడడం, ఎంజాయ్ చేయడం వల్ల ఆక్సీటోసిన్ విడుదలవుతుంది. దీంతోపాటు సెరటోనిన్ కూడా మెరుగుపడుతుంది. ఈ రెండు రసాయనాలు ఉత్సాహాన్ని కలిగించేవే. అందువల్ల ఇతరులతో సన్నిహితంగా మెదలడం వల్ల మెదడుకు ఈ రసాయనాల వల్ల కొత్త శక్తి లభిస్తుంది. కేవలం తోటివారితో మాట్లాడడం మాత్రమే కాదు. గార్డెనింగ్, డ్రాయింగ్, మ్యూజిక్ వినడం వంటి పనులు కూడా చురుకుదనాన్ని కలిగిస్తాయి.

**చిరునవ్వు..** సంతోషంగా ఉన్నప్పుడే నవ్వగలుగుతాం అనేది సత్యమే. కానీ నవ్వడం వల్ల కూడా సంతోషం కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలి. వీలైనంత వరకు నవ్వుతూ ఉండడానికి ప్రయత్నించండి. చిరునవ్వు అయినా, బిగ్గరగా నవ్వినా సంతోషం కలుగుతుంది. కృత్రిమంగా నవ్వినా, సహజంగా నవ్వినా మెదడులో కలిగే స్పందనలు దాదాపు ఒకేలా ఉంటాయి. అందువల్ల ఒత్తిడి ఎక్కువైనప్పుడు, ఆనందాన్ని కోరుకున్నప్పుడు నవ్వడానికి ప్రయత్నించండి. దీనివల్ల మెదడులో సంతోషాన్ని కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. దీంతో మీరు ఆనందంగా ఉండగలుగుతారు.

**సూర్యకాంతితో చురుకుదనం..**

వీలున్నంత వరకు సూర్యోదయం, సూర్యాస్తమయం సమయంలో ఆరుబయట తిరగండి. లేదా ఆఫీస్ వేళల్లో కాస్త సూర్యకాంతి పడేలా చూసుకోండి. అలాగని ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకూడదు. సూర్యకాంతి మెదడులో సెరటోనిన్ అనే రసాయనం విడుదలయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది మెదడుకు మంచి శక్తినిస్తూ, మనల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. శరీరంలో మెలటోనిన్ విడుదలయ్యేలా కూడా సూర్యకాంతి తోడ్పడుతుంది. ఇది మంచి నిద్రను అందిస్తుంది.

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!



మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

# సమతుల సూత్రాలు



మహిళలు సమతుల ఆహారాన్ని వేళ ప్రకారం తీసుకుంటూ, శారీరక వ్యాయామానికి సరైన ప్రాధాన్యమిస్తూ ఉంటే అధికబరువు సమస్యే దరిచేరదు. అయితే, చాలామందికి ఆహారం తీసుకోవడంలో సరైన ప్రణాళిక ఉండదు. దాంతో అధిక బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నది పోషకాహార నిపుణుల అభిప్రాయం. ఆహార ప్రణాళికకు నిపుణులు అందిస్తున్న 5 సూత్రాలు..

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమైన ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది.

మనిషి తన అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారపదార్థాలు సరియైనపాళ్ళలో వుండాలి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన శక్తినీ, అమినో ఆమ్లాలనీ, విటమిన్లనీ, లవణాలనీ, కొవ్వునీ, పిండి పదార్థాలనీ ఇవ్వగలిగి వుండాలి. ఇటు వంటి ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటాం. ఆహారపదార్థాలు సరియైన పాళ్ళలో లేక పోతే... అంటే- కొన్ని పదార్థాలు ఎక్కువైనా, తక్కువైనా అందులోని సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. అయితే మనం రోజూ తినే ఆహారాన్నే కొద్దిగా మార్పులు, చేర్పులతో సమతుల్యంగా మలచుకోవచ్చు. సమ తుల్య ఆహారం కన్నా ఆరోగ్యకరమైనదీ, పుష్టికరమైనదీ సాధారణ శ్రమ చేస్తూ జీవనం సాగించే వారికి ఈ విధమైన ఆహారం సమతుల్యంగా ఉండవచ్చు.ఇందుకోసం నిపుణులు అందిస్తున్న పంచ సూత్రాలను చూద్దామా...

**1.ఆహార ప్రణాళిక:**

డైట్ ప్లాన్ సరిగ్గా ఉండాలి కదా అని ఒకే తరహా ఆహారంతో సరిపెట్టేయకూడదు. దీని వల్ల ఆ ప్రణాళిక సవ్యంగా నడవదు. కొన్ని రకాల పదార్థాలు మరికొన్నింటితో కలిపితే రుచిగానే కాదు, ఆరోగ్యానికీ మేలు కలుగుతుంది. అయితే, ఏ పదార్థాలు కలిపితే శరీరానికి మంచిది అనేవి తెలిసుండటం ముఖ్యం. ఉదాహరణకి- చేపలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. అయితే, చేపలను కూరల రూపకంగానే కాకుండా ఆవిరి మీద ఉడికించి, గ్రిల్ చేసి, ఇతర కూరగాయల సలాడ్స్‌తో తీసుకోవచ్చు.

**2.ఎంపిక ప్రధానం:**

లక్ష్యం వైపుగానే ఆహారపు అలవాట్లు ఉండాలి. మనకు నచ్చనిదె%నా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని కూడా మెల్ల మెల్లగా మొదలుపెట్టి శరీరానికి అలవాటు చేయవచ్చు. దీని వల్ల లక్ష్యానికి త్వరగా చేరువకావచ్చు.

**3.భాగస్వామి ఎంపిక:**

కుటుంబంలోనో, స్నేహితుల్లోనో, సహోద్యోగుల్లోనూ.. మీలాగే ఆహారనియమాలు పాటించే వ్యక్తిని ఈ నియమాల్లో భాగస్వామిగా ఎంచుకోండి. దీని వల్ల ఆహార నియమాలను పాటించడంలో ప్రోత్సాహం ఉంటుంది. వాయిదా వేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. వాయిదా వేసినా తిరిగి కొనసాగించే ధోరణి ఈ పద్ధతిలో ఎక్కువ.

**4.కితాబు ఇచ్చేసుకోకండి:**

మీకు మీరుగా నేను చాలా బాగా ఆహార నియమాలు పాటించగలనుఅనే కితాబు ముందే ఇచ్చుకోకండి. ఎప్పుడె%నా నియమాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు తిట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల మీ ప్రణాళిక కూడా పూర్తిగా మూలన పడే అవకాశమూ ఉంది. అందుకే, ప్రతి రోజూ ఈరోజును కొత్తగా, ఇంకా మరింత ఆరోగ్యకరమైన ఆహార నియమాలతో ప్రారంభిస్తాను అనుకోండి.

**5.ఒత్తిడిని అదుపులో ఉంచండి:**

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమె%న ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది. అందుకని మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకొని, నియమాల అమలు సక్రమంగా జరిగేలా చూడాలి.

**సమతుల్య ఆహారం:**

1. బియ్యం - 520 గ్రా, 2. పప్పుధాన్యాలు - 50గ్రా 3. ఆకుకూరలు - 40గ్రా, 4. కూరగాయలు - 70 గ్రా, 5. దుంపలు - 60 గ్రా, 6.పాలు - 200 గ్రా, 7. నూనెలు - 45 మి.లీ, 8. చక్కెర, బెల్లం - 35 గ్రా. అయితే -న్యూట్రీషన్ మన ఆరోగ్యానికి సరిపోయే సమగ్ర ఆహారం సూచిస్తారు.

పప్పు ధాన్యాలకు బదులుగా రెండుకోడి గ్రుడ్లు లేదా 50 గ్రాముల మాంసం, చేప సమానపోషక విలువలు కలిగి వుంటాయి. కొద్దిగా మార్పులతో ఈ రకమైన పాళ్ళఆహారం తీసుకుంటే అది సమతుల్య ఆహారానికి దగ్గరగా వుంటుంది. సమతుల్య ఆహారంలోకి వివిధ అంశాల పోషక విలువలు తెలుసుకోవలసిన అవసరం చాలా వుంది.

**ఆకుకూరలు - కూరగాయలు:**

సమతుల్యఆహారంలో ఇవి అత్యంత విలువైన భాగాలు. పచ్చ టి తాజా ఆకుకూరల్లో, కూరగాయల్లో బి, సి, కె. విటమిన్లు, ఇను ము, కాల్షియం తదితరాలు పుష్కలంగా వుంటాయి. వీటి లో ప్రోటీన్లు, పిండి పదార్థాలూ, కొవ్వులు ఉండవు. అ యితే ఆకుకూరల్లో వుండే పీచుపదార్థం ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అవసరానికి మించి లావుగా వున్నవాళ్లు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల్ని ఎక్కువచేయడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చు.

# ఆయుర్వేద వైద్యం ఉత్తమం

పిల్లలు సాధారణంగా తినడానికి మరాం చేస్తుంటారు. అలాంటి వారు ఇష్టంగా తినే విధంగా మరమరాలు(బొనుగులు), పేలాలను చిన్నగా దంచి ఆ మిశ్రమాన్ని ఉడికించి పిల్లలకు తినిపించాలి. రుచి కోసం నెయ్యి కూడా కలుపుకోవచ్చు. జొన్న అంబలి, జావా కూడా పిల్లలకు పట్టించాలి. రాగులతో చేసిన అంబలి కూడా వడదెబ్బ తగలకుండా పిల్లలను రక్షిస్తుంది. రాగులు పోషకాల్లో మిన్న అంటారు. సెరాలాక్ లాంటి వాటికన్నా సహజ సిద్ధంగా ఇంట్లో తయారు చేసిన రాగులతో మాల్ట్‌వా, జావా తాగిస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. చర్మం మృదువుగా కోమలంగా తయారవుతుంది. జుత్తు కూడా నిగనిగలాడుతుంది. కళ్లు తేజోవంతంగా నిగనిగలాడుతూ కనిపిస్తాయి.

**పళ్ల రసాలతో ఎంతో మేలు**

వేసవి తీవ్రత అంతకంతకూ పెరుగుతుండడంతో శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. తాజా పళ్ల రసాలను తీసుకుంటే తక్షణ శక్తి లభించడమే కాకుండ పుష్కలమైన పోషకాలు లభిస్తాయి. ఎండ తీవ్రత వల్ల శరీరం డ్రైగా మారడాన్ని రసాలతో ఉపశమనం లభిస్తుంది. పాలు, నెయ్యి, చక్కెర మిశ్రమాన్ని రోజుకో చంచా చొప్పున తీసుకుంటే శరీరం అలసటకు గురి కాదు. తులసి ఆకులు, తేనే, అల్లం వామ పరగడుపున తీసుకుంటే వేసవిలో వచ్చే అన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

**అల్లం తేనేతో అజీర్తికి చెక్**

పరగడుపున అల్లం తేనే కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు. వీలైతే జీలకర్ర, కొంచెం బెల్లం కలిపిన మిశ్రమాన్ని పరగడుపున తీసుకోవడం ద్వారా కడుపు శుభ్రం అవుతుంది. వడదెబ్బ తగలకుండా కూడా ఇది ఎంతో ఉపకరిస్తుంది. బెల్లం తీసుకోవడానికి ఇష్టపడని వారు ఓరల్‌డీహైడ్రేషన్ పౌడర్ కలుపుకొని నీటిని తీసుకుంటే మంచిది. ఓరల్ డీహైడ్రేషన్ పౌడర్ లేని పక్షంలో చక్కెర, చిటికెడు ఉప్పు మిశ్రమాన్ని కలిపి తీసుకుంటే చమటలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

**కొబ్బరి నూనేతో తైలమర్థన**

తలకు కొబ్బరి నూనె రాసుకోరా అంటే ఈ కాలం పిల్లలు కొరకొరగా చూస్తారు. కానీ..పెద్దలకే కాదు పిల్లలకు కూడా కొబ్బరి నూనే వాడడం ఎంతో ఉపయుక్తం. తలకు, చేతులకు చక్కగా మర్ధన చేసుకోవాలి. చెవుల్లోనూ, ముక్కు లోపలి భాగంలోనూ కొబ్బరి నూనెను రాసుకోవాలి. చెవుల్లో నూనె పోసుకోవడం వల్ల కర్ణభేరి చల్లబడుతుంది. దీంతో మెదడు కూడా చల్లగా ఉంటుంది. కొబ్బరి నూనె కన్నా ఆముదం నూనే ఇంకా మంచిది.



జుత్తు ఒత్తుగా పెరగడమే కాకుండా చర్మం పొడిబారకుండా చూసుకుంటుంది.

సూపు..సూపర్!

చికన్, మటన్‌ల కంటే సూపులు చాలా బెటర్. చిన్న పిల్లలకు చక్కగా జీర్ణం అవుతుంది కూడా. ఎండలు అతిగా ఉంటే వేడితో వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉంది. అందుకే చెవుల్లో కాటన్ దూది పెట్టుకుంటే.. వేడి నుండి కొంత ఉపశమనం లభించినట్లు అవుతుంది.

అతి వ్యాయామం అనర్ధదాయకంసిక్స్ ప్యాక్ బాడీ కోరుకునే కుర్రాళ్లు జిమ్ముల చుట్టూ చక్కర్లు కొట్టడం పరిపాటి. అయితే ఇది ఎండాకాలం అన్న విషయాన్ని వారు ఒక సారి గమనంలో ఉంచుకోవాలి. వేసవిలో అతిగా వ్యాయామం చేయడం అంత మంచిది కాదు. జిమ్ములో ఎక్సైర్‌సైజులకు బదులు స్మిమ్మింగ్ చేయడం చాలా ఉత్తమం. కొంత మంది చల్లని బీర్ లాంటి ఆల్కహాల్, మత్తు పదార్థాలు తీసుకుంటుంటారు. వేసవిలో అసలు తీసుకోకూడదని గమనించాలి.

కండరాల బిగుతుకు తైల మర్ధన

మసాజ్.. స్పా.. ఈకాలం పిల్లల టేస్ట్‌లు ఇవి. ఇవేం అలవాట్లు అని చీదరించుకునే తల్లిదండ్రులు ఉన్నారు మన సమాజంలో . అయితే కండరాల బిగుతుకు తైల మర్ధన తప్పని సరి. ఇది ప్రాచీన ఆయుర్వేదంలోనూ ఉంది. కాలంతో పాటు మనుషులు మారారు.. మనుషుల అభిరుచులూ మారాయి. ఇదే ఈకాలపు ఆధునిక ట్రెండ్ మసాజ్! తైలమర్ధన ద్వారా ఇమ్యూనిటీ పెరుగుతుంది. చర్మం డ్రైనెస్ తగ్గించడానికి వారానికి రెండు దఫాలు తైలమర్థన ఎంతో ఉపయుక్తం.

**శనగపిండి నలుగుతో కాంతివంతమైన శరీరం**

శనగ పిండితో శరీరానికి నలుగు పెట్టుకుంటే శరీరం కాంతివంతంగా మెరుస్తుంది.

పసుపు, శనగపిండితో పిల్లలకు చక్కగా స్నానం చేయించి సాంబ్రాణి వేస్తే అలసలు పోతుంది. పిసి పిల్లలు హాయిగా నిద్ర పోతారు.

# యువత విజయ గాధల్ని లిఖించుకోవాలి

**- ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం అవసరం - నిరంతర అధ్యయనకారులుగా నిలవాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): యువతరం తన విజయగాధలను లిఖించుకునే దిశగా పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ గణితశాస్త్ర విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ నాన్‌లీనియర్ ఫంక్షనల్ అనాలసిస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గణితశాస్త్రం వైవిధ్యమైన అనువర్తనాలను కలిగి ఉందన్నారు. విజయాన్ని తమ డిఎన్ఏగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునే ప్రయత్నం జరగాలన్నారు.ఉద్యోగ విరమణ చేస్తున్న ఆచార్య జి.వి. రవీంద్రనాథ్ బాబును అభినందించారు. పదవీ విరమణ అనంతరం సైతం విభాగ విద్యార్థులకు చురుకైన సేవలు అందించాలని సూచించారు. నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. సామర్థ్యాలను పెంపొందించుకోవడం, నిరంతర అధ్యయన కారులుగా నిలవడం అవసరమన్నారు. సోషల్ మీడియాలో విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు. వ్యక్తిత్వాన్ని మార్చుకునే ప్రయత్నం జరగాలన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లో యువత భాగం కావాలని ఆహ్వానించారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ నూతన జ్ఞానాన్ని పొందడానికి ప్రయత్నించాలన్నారు.ఈ రంగంలో అధునాత విధానాలను తెలుసుకోవాలన్నారు. సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ మేథమేటిక్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు.తద్వారా నూతన అవకాశాలు, ఆలోచనలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.వి.రవీంద్ర బాబు మాట్లాడుతూ ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ అనువర్తనాలపై సదస్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య జి.నానాజీ రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య పి.ఏ కామేశ్వరి, ఆచార్య కె.పి.ఆర్ శాస్త్రి, ఆచార్య పి.డి.ఎన్ శ్రీనివాసు, కొరియా నుంచి డాక్టర్ యోల్ జె చో, ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ ఆచార్యలు మహమ్మద్ ఇందాద్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సి.డిని వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించి, ఆచార్య రవీంద్రబాబును సత్కరించారు.

# అనకాపల్లిలో "కాఫీ విత్ కార్పొరేటర్స్" కార్యక్రమం



విశాఖపట్నం(విజయభాను న్యూస్): జివిఎంసి పరిధిలోని అనకాపల్లి జోన్ లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ ఆధ్వర్యంలో అనకాపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటరులతో శనివారం "కాఫీ విత్ కార్పొరేటర్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ చాలా మంది కార్పొరేటర్లు తమ సమస్యలను కౌన్సిల్ సమావేశాలలో చెప్పుకునేందుకు వీళ్ళు పడక పోవడంతో ఎంతో నిరాశ చెందడం చూశామని, అందుకు ప్రతి జోనులో "కాఫీ విత్ కార్పొరేటర్స్" కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులతో మీ ముందుకు వచ్చామన్నారు. ఇందులో మీ మీ వార్డులలోని సమస్యలను ప్రతి కార్పొరేటరు చెప్పుకునేందుకు వీలుంటుందని, వాటన్నిటినీ ఆయా వార్డు అభివృద్ధి పథకంలో పొందుపరిచి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతే కాకుండా స్వచ్ఛ సర్వేక్షన్ - 2022లో ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ "కాఫీ విత్ కార్పొరేటర్స్" కార్యక్రమం ద్వారా మా వార్డులో ఉన్న సమస్యలను వినిపించేందుకు, పరిష్కరించేందుకు ఈ వేదిక చాలా బాగుందని, మా నిర్ణయాలను, మాపై ప్రజలు పెట్టుకున్న ఆశయాలను చెప్పేందుకు ఇది ఒక మంచి వేదికని, మా సమస్యలు వినేందుకు అధికారులతో మా జోనుకు వచ్చినందుకు మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం 81, 82, 83, 84వ వార్డుల వార్డు కార్పొరేటర్లు వారి వారి వార్డులలో సమస్యలను వివిరించి, వాటన్నింటినీ ఒక రిప్రజేంటేషన్ రూపంలో కమిషనర్ కు సమర్పించారు. కమిషనర్ సభ్యులు ఇచ్చిన సమస్యలను పరిశీలించి, మూడు రకాలుగా విభజించి వాటిపై చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

# అక్కరమాని ఆధ్వర్యంలో భారీ సంఘీభావ యాత్ర

మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఆటో మోటార్ సెంటర్ నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు నూతన జిల్లాల విభజన కోసం నోటిఫికేషన్ సంఘీభావంగా వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ యువకులు పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిర్ణయానికి సంఘీభావం తెలుపుతూ ఉండడం అభినందనీయమన్నారు.

ఆనాడు పాదయాత్రలో ఇదే హామీ ఇచ్చారు ప్రతి ఒక్క హామీ కూడా నిర్వహించినటువంటి ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని అన్నారు యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలి అంటే జిల్లాల పునర్విభజన జరిగి ప్రతి జిల్లా కేంద్రంగా పరిపాలన జరిగినట్లయితే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సంకల్పంతో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారని ఆమె కొనియాడారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్ల అప్పారావు,విశాఖ పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కాంతారావు, కార్పొరేటర్లు ఉమ్మడి స్వాతి దాస్,అక్కరమాని రోహిణి మువ్వల లక్ష్మి సురేష్, వార్డు ఇంచార్జ్ పల్లా దుర్గారావు, సురడా వెంకటలక్ష్మి,పీతల గోవింద్ ,గుడ్డులసత్య రెడ్డి,కనక రాజు,కెల్లా సత్యనారాయణ, ఎలాజి,ఉమ్మిడి కల్యాణ్, ప్రసాదాల భాగ్యా నందం అచ్చి రమేష్, కోటేశ్వరరావు రెడ్డి,శిరీష,సత్యవతి, పండరి బాయ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఐక్యమత్యంతోనే గ్రామాభివృద్ధి

**- జాతీయ రహదారి ఇరువైపులా స్వచత-శుభ్రత కార్యక్రమం చేపట్టిన గంకల కవిత అప్పారావు**

**- నడి వీధులలో శ్రమదానం నిర్వహించి ఆదర్శంగా నిలిచిన మహిళా కార్పొరేటర్**



కంచరపాలెం (విజయభాను న్యూస్) : గ్రామస్తులు ఐక్యమత్యంతో ఉన్నప్పుడు గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు అన్నారు.శనివారం నాడు వార్డులో గల ఊర్వశి జంక్షన్ నుంచి కప్పరాడ జాతీయ రహదారి వరకు రోడ్డు కు ఇరువైపులా శ్రమదానం కార్యక్రమం చేపట్టారు.రోడ్డు కు ఇరువైపులా నేరుగా ఆమె చేతుల మీదుగా పరిశుభ్రత కార్యక్రమంనకు శ్రీకారం చుట్టి మొదలు పెట్టారు.ముందుగా ఊర్వశి జంక్షన్ ఇరువైపులా కాలువలు వద్ద పేరుకుపోయిన చెత్తను,ప్లాస్టిక్ వ్యర్థలను శుభ్రపరిచి బ్లీచింగ్ జల్లి,వార్డులో గల దేవాలయలు వద్ద,పార్కులలో పేరుకుపోయిన గడ్డిని,చెత్తను గ్రామస్తులు,మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఏరివేసి సోడియం హైపో క్లోరైడ్ ద్రావణని పిచికారీ చేయించారు.జాతీయ రహదారి కి మధ్యలో గల ఫుట్ పాత్ పై ఉన్న మొక్కలలో చెత్త పేరుకుపోయి, అ సాంఘిక కార్యక్రమాల వల్ల ఏర్పడిన ప్లాస్టిక్ వ్యర్థలను, సీసాలను ఏరివేసి క్లీన్ అండ్ గ్రీన్ ప్లా కార్డ్ లను ఏర్పాటు చేసారు.రోడ్డు చుట్టుపక్కల ఉన్న వ్యర్థ చెత్తను తొలగించి,మురుగు కాల్వలు శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తడి,పొడి చెత్తను వేరు వేరుగా వేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

స్వచత శుభ్రత ప్రణాళికలో భాగంగా గ్రామస్తులందరూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చెట్లను పెంచాలని కోరారు.భూగర్భ జలాలు పెరగాలంటే మొక్కలు తప్పని సరిగా నాటాలన్నారు.తడి,పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించే విషయమై ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించారు.గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రోడ్డుకు అడ్డంగా ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి స్వచ్ఛభారత్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందన్నారు.తడి,పొడి చెత్తపై అవగాహనా ర్యాలీ తీయడం జరిగిందని తెలిపారు.వచ్చే ఏడాదికి గ్రామంలో సరిపడా మొక్కల పెంపకానికి ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందన్నారు.ఇప్పటివరకు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాలు గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నగర ఉపాధ్యక్షులు గంకల అప్పారావు,శానిటేషన్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాల పునర్వ్యవస్థీకరణతోనే

# అభివృద్ధి సాధ్యం



మధురవాడ (విజయభాను న్యూస్) : జిల్లాల పునర్వ్యవస్థీకరణతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి అభిప్రాయం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా 13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచే ప్రక్రియ చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ శనివారం పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మధురవాడ జీవీఎంసీ జోన్ 2కార్యాలయం వరకు మహిళలు, విద్యార్థులతో కలిసి మంత్రి అవంతి పాదయాత్రతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికార వికేంద్రీకరణే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలుచేస్తూ ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు, గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాల కాలంగా నెరవేరని ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చుతూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు.

అదే విధంగా మన్యం ప్రజలను గౌరవిస్తూ అల్లూరి సీతారామరాజు పేరును ఒక జిల్లాగా, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు ఎన్టీఆర్ పేరును ఎన్టీఆర్ కృష్ణ జిల్లా గా ప్రకటించడం శుభ సూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాతసత్యనారాయణ , జీవీఎంసీ ఎనిమిదో వార్డ్ కార్పొరేటర్ లోడగల అప్పారావు, ఎస్ కేఎంఎల్ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ వంకాయల మారుతి ప్రసాద్, వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు, గాదె రోసి రెడ్డి, పిళ్ళా సత్యనారాయణ,6,7 వార్డు అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com